# క్రై కౌంటర్

webisite:www.crimecounter.in | ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం | తెలుగు దిన పత్రిక

సంపుటి : 03 సంచిక : 133 శుక్రవారం 20-02-2026 పేజీలు : 4 వెల : 2/-



క్రై కౌంటర్ News
ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం
తెలంగాణ సూర్యాపేట్ జిల్లా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
రిపోర్టర్లు కావలెను
- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు
Contact No: 98497 07349


# పత్తి రైతులకు అలర్ట్



ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పత్తి పంట సాగు చేసిన రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అలర్ట్ జారీ చేశారు. రేపటితో జిల్లాలో సీసీఐ కేంద్రాల ద్వారా పత్తికొనుగోళ్లు బంద్ కానున్నట్లు చెప్పారు. ఇంకా రైతులు ఎవరైనా పత్తిని అమ్మాలనుకుంటే రేపటితో అమ్మకాలు చేసి మద్దతు ధర పొందాలని సూచించారు. ఇప్పటి వరకు జిల్లాలో రూ.583.23 కోట్ల విలువైన పత్తిని కొనుగోలు చేసినట్లు తెలిపారు. పత్తి రైతులకు అలర్ట్. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పత్తి కొనుగోళ్లు బంద్ కానున్నాయి. సీసీఐ ఆధ్వర్యంలో ప్రస్తుతం పత్తి కొనుగోళ్లు చేస్తుండగా.. రేపటి అవి పూర్తికానున్నాయి. ఉమ్మడి జిల్లాల్లో సుమారు నాలుగు నెలల కాలంలోనే రూ.583.23కోట్ల పత్తిని సీసీఐ సేకరించింది. దాదాపు 82 శాతం సొమ్మును రైతుల ఖాతాల్లోకి జమ చేసింది. ఖమ్మం, భద్రాచలం, కొత్తగూడెం, మద్దులపల్లి, మధిర, వైరా, బూర్గంపాడు, ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీల ఆధ్వర్యంలో 14 సీసీఐ కొనుగోలు కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. గతేడాది అక్టోబర్‌లో కొనుగోళ్లు మొదలు కాగా.. ఈనెల 17 వరకు 7,45,391 క్వింటాళ్ల పత్తి సేకరించారు. వాటి విలువ రూ.583.23 కోట్లు. ముందు వారానికోసారి రైతుల బ్యాంకు ఖాతాల్లో నగదు చేయగా.. ప్రస్తుతం మూడు రోజుల్లోనే డబ్బులు పడుతున్నట్లు మార్కెటింగ్‌శాఖ అధికారులు వెల్లడిస్తున్నారు. దాదాపు 6,01,391 క్వింటాళ్లకు రూ.481.11 కోట్ల చెల్లింపులు జరిగాయని చెప్పారు. ఉమ్మడి జిల్లాలో 4.77 లక్షల ఎకరాల్లో పత్తి సాగుచేయగా గతేడాదితో పోలిస్తే దిగుబడి కాస్త తగ్గింది. దానికి తోడు మొంథా తుపాను ధాటికి పత్తి తడవటంతోపాటుగా తెగుళ్ల కారణంగా చాలా ఎకరాల్లో మొక్కలు చనిపోయాయి. దీంతో చాలా రైతులు పత్తిపంటను తొలగించి మొక్కజొన్న సాగుచేశారు. ప్రారంభంలో సీసీఐ కేంద్రాల ఏర్పాటులో జాప్యం కారణంగా రైతులు దళారులను ఆశ్రయించాల్సి వచ్చింది. వ్యాపారులు తక్కువ ధరకే పత్తి కొనుగోలు చేయటంతో రైతులకు గిట్టుబాటు కాలేదు. ఆ తర్వాత సీసీఐ ద్వారా క్వింటాకు రూ.8,110 చొప్పున మద్దతు ధర లభించింది. ఇక ఈ ఏడాది ప్రభుత్వం కొత్తగా కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలు చేసింది. చాలా మంది రైతులకు స్మార్ట్‌ఫోన్లు లేక, యాప్‌పై అవగాహన లేక ఇబ్బందులు పడ్డారు. ఆ తర్వాత అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించటంతో పరిస్థితుల్లో కాస్త మార్పు వచ్చింది. కాగా, శుక్రవారంతో సీసీఐ కొనుగోళ్లు ముగియనున్న నేపథ్యంలో మిగిలిన రైతులు స్లాట్ బుక్ చేసుకొని నిబంధనల ప్రకారం పత్తి విక్రయించి మద్దతు ధర పొందాలని అధికారులు సూచిస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పత్తి సాగు చేసిన రైతాంగానికి వ్యవసాయ మరియు మార్కెటింగ్ శాఖ అధికారులు జారీ చేసిన తాజా హెచ్చరిక సాగు సాఫీగా సాగుతున్న తరుణంలో ఒక్కసారిగా కలకలం రేపింది, ఎందుకంటే కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా జరుగుతున్న ప్రభుత్వ కొనుగోళ్లు రేపటితో ముగియనున్న నేపథ్యంలో రైతులు తమ వద్ద మిగిలి ఉన్న పంటను అమ్ముకునేందుకు పరుగులు తీస్తున్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలోని సాగు విస్తీర్ణం మరియు పండించిన దిగుబడిని పరిగణనలోకి తీసుకుంటే, ఇప్పటివరకు జరిగిన కొనుగోళ్లు ఒక ఎత్తయితే, చివరి నిమిషంలో మార్కెట్‌కు వచ్చే లోడును నిర్వహించడం అధికారులకు సవాలుగా మారింది. సుమారు నాలుగు నెలల సుదీర్ఘ ప్రక్రియలో 14 కేంద్రాల ద్వారా భారీ ఎత్తున సేకరణ జరిగినప్పటికీ, మారుమూల గ్రామాల్లో ఉన్న చిన్నకారు రైతులు ఇంకా రవాణా సౌకర్యాలు లేక లేదా కూలీల కొరతతో పత్తిని నిల్వ ఉంచుకోవడం గమనార్హం. ప్రభుత్వం నిర్దేశించిన క్వింటాకు రూ. 8,110 మద్దతు ధర అనేది ప్రైవేట్ వ్యాపారుల కంటే మెరుగ్గా ఉండటంతో, సీసీఐ కేంద్రాలు మూతపడితే తాము దళారుల చేతిలో మోసపోతామని రైతులు ఆందోళన చెందుతున్నారు. గతేడాది అక్టోబర్‌లో ప్రారంభమైన ఈ కొనుగోలు ప్రస్థానంలో సాంకేతిక అవరోధాలు, వర్షాల కారణంగా తడిసిన పత్తి నాణ్యత సమస్యలు ఎదురైనప్పటికీ, అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి చెల్లింపుల ప్రక్రియను వేగవంతం చేయడం విశేషం. ముఖ్యంగా భద్రాచలం, మధిర, వైరా వంటి కీలక ప్రాంతాల్లోని మార్కెట్ కమిటీలు స్లాట్ బుకింగ్ విధానంలో ఎదురైన ఇబ్బందులను అధిగమించేందుకు క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాయి. కపాస్ కిసాన్ యాప్ ద్వారా డిజిటల్ పద్ధతిలో రిజిస్ట్రేషన్ చేసుకోవడం వల్ల పారదర్శకత పెరిగినప్పటికీ, స్మార్ట్‌ఫోన్ వాడకం తెలియని వృద్ధ రైతులకు స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారులు తోడ్పాటునందించారు. మొంథా తుపాను ప్రభావంతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అందించిన ఈ కొనుగోలు వెసులుబాటు ఒక ఆసరాగా నిలిచింది, అయినప్పటికీ దిగుబడి తగ్గడం మరియు తెగుళ్ల సమస్య కారణంగా పెట్టుబడి కూడా రాని పరిస్థితి కొందరిలో నెలకొంది. ఈ నేపథ్యంలో రేపటి గడువు ముగిసిన తర్వాత కొనుగోలు కేంద్రాలను పొడిగించే అవకాశం లేదని స్పష్టమవడంతో, మిగిలిపోయిన స్టాక్‌ను త్వరితగతిన తరలించాలని అధికారులు మైకుల ద్వారా గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. చెల్లింపుల విషయంలో 82 శాతం నగదు ఇప్పటికే నేరుగా రైతుల ఖాతాల్లోకి జమ కావడం గమనార్హం, మిగిలిన 18 శాతం కూడా సాంకేతిక ప్రక్రియ పూర్తి కాగానే విడుదల కానుంది. జిల్లా యంత్రాంగం మరియు మార్కెటింగ్ శాఖ సమన్వయంతో నిర్వహించిన ఈ భారీ కొనుగోలు ప్రక్రియ ముగింపు దశకు చేరుకోవడంతో, ఇకపై రైతులు తమ పొలాల్లో తదుపరి పంటలైన మొక్కజొన్న లేదా ఇతర వాణిజ్య పంటల సాగుపై దృష్టి సారించాలని సూచిస్తున్నారు. ఈ క్రమంలోనే సీసీఐ కేంద్రాల వద్ద రద్దీ పెరగకుండా ఉండేందుకు అదనపు సిబ్బందిని కేటాయించడం మరియు రైతులు అసౌకర్యానికి గురికాకుండా చూడటం అధికారుల తక్షణ బాధ్యతగా మారింది. ఖమ్మం జిల్లా చరిత్రలో ఇది ఒక ముఖ్యమైన సీజన్‌గా నిలిచిపోనుంది, ఎందుకంటే ప్రకృతి వైపరీత్యాల మధ్య కూడా ఇంత పెద్ద మొత్తంలో పత్తి సేకరించడం సాధ్యమైంది. కాబట్టి రేపటి ఆఖరి అవకాశం వినియోగించుకుని మద్దతు ధరను పొంది ఆర్థికంగా నష్టపోకుండా ఉండాలని అధికారులు పదేపదే విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఈనెల 26 నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు..



బడ్జెట్ సమావేశాల నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈనెల 26 నుంచి బడ్జెట్ సమావేశాలు నిర్వహించటంతో పాటు ఫిబ్రవరి 28న 2026–27కు సంబంధించిన వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకుంది. ఈనెల 23న జరగనున్న మంత్రివర్గ సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకోనున్నారు. ఇక ఈసారి బడ్జెట్ సమావేశాలు 15 రోజులు నిర్వహించాలని భావిస్తున్నారు. తెలంగాణ శాసనసభ బడ్జెట్ సమావేశాలకు రంగం సిద్ధమైంది. ఫిబ్రవరి 26 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారభించాలని రేవంత్ ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఈనెల 23న తెలంగాణ కేబినెట్ సమావేశం కానుండగా.. ఆ భేటీలో దీనిపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు కసరత్తు పూర్తి చేసిన ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు వార్షిక బడ్జెట్ ప్రతిపాదనలకు తుది మెరుగులు దిద్దుతున్నారు. ఈనెల 28న ఆర్థిక మంత్రి హోదాలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క 2026–27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్నట్లు తెలిసింది. గత బడ్జెట్ కంటే ఈసారి అన్ని శాఖలకు కేటాయింపులు భారీగా ఉండే అవకాశం ఉందని సమాచారం. ముఖ్యంగా ప్రజా సంక్షేమ పథకాలు, వ్యవసాయం మౌలిక సదుపాయాల కల్పనకు ఈ బడ్జెట్‌లో పెద్దపీట వేయనున్నట్లు తెలుస్తోంది. బడ్జెట్‌పై సభ్యులు సమగ్రంగా చర్చించేందుకు వీలుగా అసెంబ్లీ సమావేశాలను 15 రోజుల పాటు నిర్వహించాలని రేవంత్ ప్రభుత్వం యోచిస్తోంది. శాసనసభ, శాసనమండలిలో ప్రతిపక్షాలు లేవనెత్తే అంశాలకు సమాధానం ఇవ్వడంతో పాటుగా.. పెండింగ్‌లో ఉన్న పలు కీలక బిల్లులను కూడా ఈ సమావేశాల్లోనే ఆమోదించుకోవాలని అధికార పక్షం భావిస్తున్నట్లు సమాచారం. 2025–26కు సంబంధించి పూర్తి స్థాయి బడ్జెట్‌ను గతేడాది మార్చిలో ప్రవేశపెట్టారు. కానీ ఈసారి ఫిబ్రవరిలోనే బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు రెడీ అయ్యారు. 2025–26 ఆర్థిక సంవత్సరంలో రూ.3,04,965 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టారు. రెవెన్యూ వ్యయం రూ.2,26,982 లక్షల కోట్లు కాగా.. మూలధన వ్యయం రూ. 36,504 వేల కోట్లు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తి స్థాయిలో ప్రవేశ పెట్టనున్న బడ్జెట్ ఇదే. ఈసారి బడ్జెట్ మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. శాఖలవారీగా చూస్తే.. అత్యధికంగా వ్యవసాయ రంగానికి రూ. 24,439 కోట్లు, పంచాయతీ & రూరల్ డెవలప్‌మెంట్ రూ.31,605 కోట్లు కేటాయించారు. గతంలో మాదిరిగానే.. ఈసారి కూడా వ్యవసాయ, పంచాయతీ, రూరల్ డెవలప్‌మెంట్ శాఖలకు పెద్దపీట వేయనున్నట్లు సమాచారం. దాంతో పాటు.. రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రీజినల్ రింగు రోడ్డు, రేడియల్ రోడ్లు, గృహజ్యోతి 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ అమలుకు ఇంధన శాఖకు నిధులు కేటాయించనున్నట్లు తెలిసింది.

## రూ.70 వేల కోట్ల 'హైదరాబాద్ బిర్యానీ కుంభకోణం'..



హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో మొదలైన చిన్న తనిఖీలు.. దేశవ్యాప్తంగా ఏకంగా రూ.70 వేల కోట్ల బిర్యానీ కుంభకోణాన్ని బయటపెట్టాయి. బిల్లులను తక్కువగా చేసి చూపించి.. ప్రభుత్వానికి కట్టే పన్నులను ఎగ్గొట్టినట్లు ఐటీ అధికారులు గుర్తించారు. అయితే ఏఐ టూల్స్ ఉపయోగించి.. ఈ భారీ స్కామ్‌ను వెలుగులోకి తీసుకువచ్చారు. ఏకంగా 1.77 లక్షల రెస్టారెంట్ల నుంచి 60 టీబీల బిల్లింగ్ డేటాను విశ్లేషించి.. ఈ కుంభకోణాన్ని ప్రపంచానికి తెలియజేశారు. బిల్లింగ్ సాఫ్ట్‌వేర్‌లో అవకతవకలను గుర్తించి.. తనిఖీలు చేయగా ఈ అసలు మోసం వెలుగులోకి వచ్చింది. హైదరాబాదీ బిర్యానీ కేంద్రంగా రూ. 70 వేల కోట్ల భారీ పన్ను ఎగవేత ను ఐటీ శాఖ తాజాగా గుర్తించడం.. దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), బిగ్ డేటా సాయంతో రెస్టారెంట్ల బిల్లింగ్ డేటాను విశ్లేషించిన ఐటీ శాఖ.. 1.77 లక్షల రెస్టారెంట్లు సాఫ్ట్‌వేర్ ద్వారా బిర్యానీ అమ్మకాలను మాయం చేసినట్లు తేలింది. బిల్లులను పూర్తిగా డిలీట్ చేయడం, తగ్గించడం వంటి పద్ధతులతో 2019 నుంచి ఈ మోసం జరిగినట్లు తాజా విచారణలో వెల్లడైంది. కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల్లో ఈ పన్ను ఎగవేత అధికంగా ఉన్నట్లు తేల్చారు. దాదాపు 27 శాతం అమ్మకాలను లెక్కల నుంచి తొలగించారని అధికారులు నిర్ధారించారు. అయితే ఇది ఇప్పటివరకు దొరికిందేనని.. విచారణ జరిపితే మరింత ఎక్కువ స్కామ్ బయటపడుతుందని తెలిపారు. హైదరాబాద్‌లోని ఓ బిర్యానీ హోటల్‌లో మొదలైన చిన్న తనిఖీ, దేశవ్యాప్తంగా దాదాపు 70 వేల కోట్ల భారీ పన్ను ఎగవేతను బయటపెట్టింది. చాలా హోటళ్లు భారీగా లాభాలు సంపాదిస్తున్నా, ప్రభుత్వానికి మాత్రం తక్కువ ఆదాయం వస్తున్నట్లు చూపిస్తున్నాయి. ఇలా పన్నులు కట్టకుండా తప్పించుకుంటున్నారని పోలీసులు గుర్తించారు. సమాచారం ప్రకారం, గత కొన్నేళ్లుగా ఇలా దాదాపు 70వేల కోట్ల దాకా పన్ను ఎగవేత జరిగినట్లు తెలుస్తోంది. హోటళ్లలో కస్టమర్లు తిన్న ఫుడ్‌కు సిస్టమ్ జనరేటెడ్ బిల్ తయారు చేసేందుకు ఉపయోగించే ఒక సాఫ్ట్‌వేర్ ద్వారా ఐటీ అధికారులు ఈ మోసాన్ని మొదట వెలుగులోకి తీసుకువచ్చారు. హైదరాబాద్‌లో దొరికిన తీగను లాగితే.. దేశవ్యాప్తంగా డొంక కదలింది. దేశంలోని పలు రాష్ట్రాల్లో లక్షలాది హోటళ్లు ఒకే రకమైన సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. సుమారు 1.77 లక్షల హోటళ్ల రికార్డులు.. 60 టెరాబైట్ల సమాచారాన్ని ఏఐ, జనరేటివ్ ఏఐ, బిగ్ డేటా అనలిటిక్స్ టూల్స్‌ను ఉపయోగించి ఈ కుంభకోణాన్ని బయటికి తీశారు. రెస్టారెంట్లలో అవకతవకలు జరగకుండా ఉండేందుకు నగదు, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు, యూపీఐ ద్వారా వచ్చే ప్రతి పైసాను సాఫ్ట్‌వేర్‌లో స్టోర్ చేస్తారు.

## సీఎం రేవంత్ రెడ్డికి మరో ఊరట..



గతంలో దాఖలైన కేసులో సీఎం రేవంత్ రెడ్డికి ఊరట కలిగింది. ఆయనపై దాఖలైన పలు కేసుల్లో కోర్టుకు హాజరు కావడం నుంచి మినహాయింపును కల్పిస్తూ హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రచారంలో భాగంగా రేవంత్ రెడ్డి అసత్య ఆరోపణలను చేశారని నమోదైన కేసులను కొట్టివేయాలని ఆయన హైకోర్టును ఆశ్రయించారు. వాటిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. కౌంటర్ దాఖలుకు పిటిషనర్‌కు ఆదేశాలు ఇచ్చింది. అదే సమయంలో రేవంత్ రెడ్డిని ప్రత్యక్ష కోర్టు విచారణ నుంచి మినహాయింపు కల్పించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలంగాణ హైకోర్టు మరో భారీ ఊరటను కల్పించింది. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో నమోదైన పలు కేసుల్లో భూపాలపల్లి కోర్టు ముందు హాజరు కావడాన్ని మినహాయింపును కల్పిస్తూ తాజాగా హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. ఎన్నికల సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభల్లో రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగాలకు సంబంధించి.. ఆధారాలు లేకుండా తనపై తీవ్ర ఆరోపణలు చేశారని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి చేసిన ఫిర్యాదుతో రేవంత్ రెడ్డిపై భూపాలపల్లి, మొగులపల్లి పోలీస్ స్టేషన్లలో పలు కేసులు నమోదయ్యాయి. అయితే తనపై నమోదైన ఈ రెండు కేసులను కొట్టి వేయాలని సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు.. ఆ రెండు కేసుల్లో భూపాలపల్లి కోర్టుకు వెళ్లి ప్రత్యక్షంగా రేవంత్ రెడ్డి హాజరు కావడాన్ని మినహాయిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అదే సమయంలో ఈ కేసులకు సంబంధించి గండ్ర వెంకటరమణా రెడ్డి తరఫు లాయర్.. కౌంటర్ దాఖలు చేసేందుకు సమయం కోరారు. దీంతో ఈ కేసులో తదుపరి విచారణను 3 వారాలకు వాయిదా వేస్తూ.. హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది.

# ఇండిపెండెంట్ అభ్యర్థి సంచలన డిమాండ్..



జనగామ మున్సిపల్ ఎన్నికల ఫలితాల సందర్భంగా కౌంటింగ్ కేంద్రం వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్, బీజేపీల్లో ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ రాకపోవడంతో స్వతంత్ర అభ్యర్థి అవసరం పడింది. అయితే ఉన్న ఒక్క స్వతంత్ర అభ్యర్థిని తమకే మద్దతు తెలపాలంటూ రెండు పార్టీలు పోటాపోటీకి దిగాయి. ఈ నేపథ్యంలోనే అతడిని లాక్కెళ్లేందుకు అటు బీఆర్ఎస్, ఇటు కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు వాగ్వాదానికి దిగడం సంచలనంగా మారింది. మున్సిపల్ ఎన్నికల ఫలితాల సందర్భంగా కొన్ని చోట్ల తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొంటున్నాయి. హంగ్ సూచనలు కనిపించిన మున్సిపాలిటీల్లో ఇండిపెండెంట్‌లకు అన్ని పార్టీలు గాలం వేస్తున్నాయి. ఛైర్‌పర్సన్ పీఠం కైవసం చేసుకునేందుకు ఆయా పార్టీలు ఏం చేయడానికైనా సిద్ధం అవుతున్నాయి. ఇప్పటికే క్యాంపు రాజకీయాలకు తెరలేపిన పార్టీలు.. అభ్యర్థులు చేజారిపోకుండా వారిని రహస్య ప్రాంతాలకు తరలిస్తున్నాయి. ఇక ఇండిపెండెంట్ అభ్యర్థుల మద్దతు కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. జనగామ మున్సిపల్ ఎన్నికల ఫలితాల వెల్లడి సందర్భంగా కౌంటింగ్ సెంటర్ వద్ద కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. రెండు పార్టీలకు చెందిన అభ్యర్థులు దాదాపు సమానంగా విజయం సాధించడంతో మున్సిపల్ ఛైర్మన్ పీఠాన్ని దక్కించుకునేందుకు రెండు పార్టీలు మేజిక్ ఫిగర్ కోసం అన్ని ప్రయత్నాలు చేపట్టాయి. రెండు పార్టీలకు సమాన సీట్లు రావడంతో.. 15వ వార్డులో విజయం సాధించిన ఇండిపెండెంట్ అభ్యర్థి పాండు ఇప్పుడు కింగ్ మేకర్‌గా మారారు. దీంతో అతడి మద్దతును పొందేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ క్రమంలోనే పాండును తమ వాహనాల్లో ఎక్కించుకుని అక్కడి నుంచి బయటికి తరలించేందుకు అటు కాంగ్రెస్, ఇటు బీఆర్ఎస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఒకరినొకరు తోసుకోవడంతో ఘర్షణకు దిగారు. దీంతో అక్కడ తీవ్ర తోపులాట జరిగి పరిస్థితి తీవ్ర ఉద్రిక్తంగా మారింది. రెండు పార్టీలు తన కోసం ఘర్షణ పడుతుండటంతో.. ఇప్పుడు కింగ్ మేకర్‌గా ఉన్న ఇండిపెండెంట్ అభ్యర్థి పాండు సంచలన నిర్ణయం తీసుకున్నారు. తన మద్దతు ఇవ్వాలంటే మున్సిపల్ ఛైర్మన్ పదవి తనకే ఇవ్వాలని ఆయన పట్టుబడుతున్నారు. దీంతో రెండు పార్టీల నేతలు ఆయనకు నచ్చజెప్పేందుకు ప్రయత్నించినా.. తన డిమాండ్‌కు వారు ఒప్పుకోకపోవడంతో తీవ్ర అసహనానికి గురైన పాండు.. అక్కడి నుంచి వెళ్లిపోయారు. దీంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నేతలు తీవ్ర అయోమయంలో పడ్డారు. మరోవైపు.. కౌంటింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత చోటు చేసుకోవడంతో రంగంలోకి దిగిన పోలీసులు.. అదనపు బలగాలను మోహరించి, పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. లాఠీలతో ఇరువర్గాలను చెదరగొట్టిన పోలీసులు.. కౌంటింగ్ సెంటర్ వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నట్లు ప్రకటించారు.

# సోషల్ మీడియాను షేక్ చేస్తున్న కోవా బన్ అంశం..



మేడారం కోవా బన్ వ్యవహారం తెలుగు రాష్ట్రాలలో చర్చనీయాంశమైంది. చిరు వ్యాపారిపై యూట్యూబ్ ఛానెల్ తీరుపై నెటిజన్లు మండిపడుతున్నారు. ఈ క్రమంలోనే రాజకీయ నేతల నుంచి కూడా ఆ చిరు వ్యాపారికి మద్దతు లభిస్తోంది. నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, మాజీ మంత్రి పరిటాల సునీత తనయుడు శ్రీరామ్ కూడా కోవా బన్ వ్యాపారికి సంఘీభావం తెలిపారు. అలాగే అతనికి మద్దతుగా నిలుస్తున్న నెటిజన్లను సైతం అభినందించారు. మానవత్వం మిగిలే ఉందని నిరూపిస్తున్నారని ప్రశంసించారు. కోవా బన్ వ్యవహారం.. ఇప్పుడు సోషల్ మీడియాలో తీవ్ర చర్చనీయాంశమైంది. చిరు వ్యాపారికి మద్దతుగా నెటిజన్లతో పాటుగా రాజకీయ నాయకులు కూడా ముందుకు వస్తున్నారు. అతనికి సంఘీభావంగా పోస్టులు పెడుతున్నారు. మద్దతు తెలుపుతున్న వారికి అభినందనలు తెలియజేస్తున్నారు. టీడీపీ ఎంపీ బైరెడ్డి శబరి, మాజీ మంత్రి పరిటాల సునీత తనయుడు పరిటాల శ్రీరామ్ కూడా కోవా బన్ వ్యాపారికి మద్దతు తెలిపారు. అతనికి సంఘీభావంగా తమ అధికారిక ఎక్స్ ఖాతా నుంచి ట్వీట్ చేశారు.

**అసలేమైందంటే?**

తెలంగాణలో మేడారం జాతర అత్యంత వైభవంగా జరిగిన సంగతి తెలిసిందే. జాతర సందర్భంగా పలువురు చిరు వ్యాపారులు పొట్ట కూటి కోసం స్టాళ్లు ఏర్పాటు చేసుకుని వ్యాపారం చేసుకున్నారు. ఈ విధంగానే ఏపీలోని రాయలసీమ ప్రాంతానికి చెందిన ఓ చిరు వ్యాపారి కూడా మేడారం జాతరలో చిన్న స్టాల్ ఏర్పాటు చేసుకున్నారు. రూ. 10లకు కోవా బన్ విక్రయిస్తూ నాలుగు రాళ్లు సంపాదించుకునే ప్రయత్నం చేశారు. అయితే ఈ కోవా బన్ వ్యాపారిపై ఓ యూట్యూబ్ ఛానెల్ సంధించిన ప్రశ్నలు.. ఇప్పుడు నెట్టింట ఆగ్రహావేశాలకు కారణమవుతున్నాయి. ఇంత తక్కువ ధరకు కోవా బన్ ఎలా అమ్ముతున్నావ్.. ఏదైనా కలిపావా.. అంటూ యూట్యూబర్ వరుస ప్రశ్నలు సంధించారు. తన అనుమానాలకు తోడు ఆ ట్యూబర్.. చిరు వ్యాపారి మతాన్ని కూడా లాగారు. ఈ కోవా బన్ నువ్వు తింటావా.. అంటూ ప్రశ్నలు వర్షం కురిపించటంతో ఆందోళనకు గురైన ఆ చిరు వ్యాపారి.. భయపడిపోయాడు. తాను ఎలాంటి కల్తీ చేయలేదని నిరూపించుకునేందుకు యూట్యూబర్లు ప్రశ్నిస్తున్న సమయంలోనే కోవా బన్ తిన్నారు. అయితే ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కాగా.. నెటిజన్లు యూట్యూబ్ ఛానెల్ మీద మండిపడుతున్నారు. ఛానెల్ వ్యూస్, లైకుల కోసం కష్టపడి వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారి గౌరవాన్ని ఇలా దెబ్బతీస్తారా అంటూ మండిపడుతున్నారు. వేలాదిమంది ఆ చిరు వ్యాపారికి మద్దతుగా నిలిచారు. సొంతూరి ప్రజలు కూడా ఆ వ్యాపారికి మద్దతుగా నిలుస్తున్నారు.

**కోవా బన్ వీడియో .. స్పందించిన టీడీపీ నేతలు**

మరోవైపు ఈ వ్యవహారంపై టీడీపీ నేతలు కూడా స్పందిస్తున్నారు. టీడీపీ నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి. ధర్మవరం టీడీపీ ఇంఛార్జి పరిటాల శ్రీరామ్ కూడా ఈ విషయం మీద స్పందించారు. ఆకలికి కులం ఉండదు, ఆత్మగౌరవానికి మతం ఉండదు, కష్టానికి పార్టీ రంగు ఉండదంటూ టీడీపీ ఎంపీ బైరెడ్డి శబరి చిరు వ్యాపారికి మద్దతుగా నిలిచారు. సోషల్ మీడియాలో తిరుగుతున్నది ఒక వార్త కాదని.. ఒక కుటుంబం పరువు అని పేర్కొన్నారు. ఒక వ్యక్తిని టార్గెట్ చేసి మాట్లాడటం సులువని.. కానీ ఆ వ్యక్తి వెనక ఉన్న బాధను చూడడానికి, సహాయం చేయడానికి ధైర్యం కావాలని అన్నారు. నిజ నిజాలు తెలుసుకోకుండా కష్టపడి కుటుంబం కోసం జీవనం సాగిస్తున్న ఒక వ్యక్తిపై సొంత లాభం కోసం నిందలు వేయడం చాలా బాధాకరమంటూ ట్వీట్ చేశారు. కోవా బన్ వ్యాపారికి అండగా నిలుస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతల తెలియజేసిన శబరి.. మనలో ఇంకా మానవత్వం మిగిలే ఉందని మీరందరూ నిరూపించారంటూ ట్వీట్ చేశారు. మరోవైపు కష్టపడి పనిచేసుకొని కుటుంబాన్ని పోషించుకునే ప్రతీ ఒక్కరినీ గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉంటుందని పరిటాల శ్రీరామ్ అన్నారు. కోవా బన్ అమ్ముకునే పేద చిరు వ్యాపారి జీవితాన్ని ఇలా రోడ్డుపైకి లాగడం దారుణమని.. యూట్యూబ్‌లో వ్యూస్, లైక్స్ కోసం కొందరు ఇలాంటి పనులు చేస్తున్నారని మండిపడ్డారు. వీలైతే పేద వారి పక్షాన నిలబడాలి కానీ ఇలా గొంతు నొక్కడం సరైంది కాదన్నారు. ఆ చిరు వ్యాపారికి మద్దతుగా నిలుస్తున్న వారికి పరిటాల శ్రీరామ్ ధన్యవాదాలు తెలియజేశారు.

# ఈ రైతు పంట పండింది..



అనంతపురం జిల్లాలో ఓ మిరప రైతు పంట పండింది. వడ్రవన్నూరుకు చెందిన తిప్పేస్వామి అనే మిరప రైతు డబ్బీ డ్రై మిరపను పండించారు. ఈ మిరప పంటను కర్ణాటకలోని బ్యాడిగి మార్కెట్ తరలించగా.. మార్కెట్లో గురువారం రికార్డు స్థాయి ధర పలికింది. క్వింటాల్ మిర్చి ఏకంగా రూ.87,786 పలికింది. దీంతో రైతును మార్కెట్ అధికారులు, వ్యాపారులు, తోటి రైతులు సన్మానించారు. పూలమాలలు వేసి, స్వీట్లు తినిపించారు. అనంతపురం జిల్లాకు చెందిన ఓ మిరప రైతు పంట పండింది. రాయదుర్గం మండలంలోని వడ్రవన్నూరుకు చెందిన తిప్పేస్వామి అనే రైతు పండించిన మిరపకు రికార్డు ధర లభించింది. తిప్పేస్వామి పండించిన డబ్బీ డ్రై మిరప.. రికార్డు స్థాయిలో క్వింటాల్ ధర రూ.87,786 పలికింది. కర్ణాటకలోని హావేరి జిల్లాలో ఉన్న బ్యాడిగి వ్యవసాయ మార్కెట్‌లో తిప్పేస్వామి పండించిన డబ్బీ డ్రై మిరపకాయలు ..ఈ రికార్డు ధర పలికాయి. దీంతో తోటి రైతులు, మార్కెట్ అధికారులు, వ్యాపారులు తిప్పేస్వామికి సన్మానం చేశారు. నాణ్యమైన మిరప పండించారంటూ పూలమాలలు వేసి, స్వీట్లు తినిపించారు. వడ్రవన్నూరు రైతులు సుమారు 2 టన్నుల మిరపను బ్యాడిగి మార్కెట్‌కు తరలించారు. మంచి ధర పలకటంతో మిరప రైతులు సంబరాలు చేసుకున్నారు. మరోవైపు గత రెండేళ్లుగా మిరప రేట్లు చతికిలపడ్డాయి. ఇటీవల మళ్లీ క్రమంగా పెరుగుతున్నాయి. దీంతో మిరప రైతులు సంతోషంలో ఉన్నారు. మిరపలో రకాన్ని అనుసరించి రెండేళ్లతో పోలిస్తే ఈ సారి నాణ్యత ప్రకారం ఒక్కో రకం మిరప రూ.7000 నుంచి రూ.8000 వరకూ పెరిగింది. దీంతో రైతులు ఆశగా ఉన్నారు. మిర్చి ధరలు నేలచూపులు చూడటంతో రెండు ఏళ్లుగా రైతులు నష్టపోయారు. దీంతో ఈసారి మిరప సాగుకు చాలా మంది రైతులు ఆసక్తి చూపించలేదు. దీంతో ఉత్పత్తి తగ్గింది. దీనికి తోడు మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలతో పాటు పొరుగు దేశాలైన పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లలోనూ ప్రకృతి వైపరీత్యాలు సంభవించాయి. దీంతో మిరప పంట దిగుబడి మరింత తగ్గింది. దీంతో ఈసారి మిరపకు డిమాండ్ పెరుగుతుందని వ్యాపార వర్గాలు చెప్తున్నాయి.

**డబ్బీ డ్రై మిరపకాయలకు ఎందుకింత డిమాండ్..**

మరోవైపు డబ్బీ డ్రై మిరపకాయలకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. వీటిని కర్ణాటకలోని బ్యాతగిరి ప్రాంతంలో ఎక్కువగా పండిస్తారు. నాణ్యమైన, మంచి రంగును కలిగి ఉంటాయి. తక్కువ కారం, ఎక్కువ సువాసన ఉండటంతో డబ్బీ డ్రై మిరపకాయలకు డిమాండ్ ఎక్కువ. డబ్బీ డ్రై మిరపకాయల పొడిని సాంబార్, పచ్చళ్ల తయారీలో ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. వీటిలో కూడా ఏ, ఏప్లస్ గ్రేడ్ అనే రెండు రకాలు ఉంటాయి. సాంబార్, మసాలా పొడులు, చట్నీలలో ఎక్కువగా ఈ మిరపకాయల పొడిని ఉపయోగిస్తుంటారు. సాధారణ మిరపకాయలతో పోలిస్తే ముదురు ఎరుపు రంగంలో కాస్త లావుగా ఉండటంతో పాటుగా డబ్బా ఆకారంలో ఉండటంతో వీటికి ఆ పేరు వచ్చింది.

# కొత్తగూడెం కార్పొరేషన్‌పై ఎర్రజెండా..




కొత్తగూడెం కార్పొరేషన్‌లో ఎర్రజెండా ఎగిరేందుకు సమయం ఆసన్నమైంది. అత్యధిక స్థానాల్లో గెలిచిన సీపీఐ కార్పొరేటర్ అభ్యర్థులు.. మేయర్ కుర్చీపై కన్నేశారు. కూనంనేని సాంబశివరావు నియోజకవర్గంలో.. సీపీఐ ఘన విజయం ఆ పార్టీలో సరికొత్త జోష్‌ను నింపింది. ఇక కాంగ్రెస్ పార్టీతో పొత్తు లేకుండా టీడీపీతో కలిసి పోటీ చేసిన సీపీఐ.. ఘన విజయం సాధించి హస్తం పార్టీకి షాక్ ఇచ్చారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో సంచలనం చోటు చేసుకుంది. ఎవరూ ఊహించని విధంగా కొత్తగూడెం కార్పొరేషన్‌లో సీపీఐ పార్టీ ఘన విజయం సాధించింది. కొత్తగూడెం కార్పొరేషన్‌లోని అత్యధిక వార్డుల్లో విజయం సాధించిన ఎర్రదళం.. మేయర్ పీఠాన్ని కైవసం చేసుకునేందుకు రెడీ అయింది. అయితే మెజార్టీకి అవసరమైన స్థానాలు రాకపోవడంతో.. సీపీఐకి ఇతర పార్టీల మద్దతు అవసరం కానుంది. సీపీఐ ఏకైక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఇలాఖాలో ఆ పార్టీ మేయర్ పీఠాన్ని దక్కించుకోనుండటంతో.. ఆ పార్టీ వర్గాల్లో సరికొత్త ఉత్సాహం నెలకొంది. మొత్తం 60 వార్డులకు గానూ 25 వార్డుల్లో సీపీఐ విజయం సాధించింది. కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో సీపీఐ-టీడీపీ కూటమిగా పోటీ చేయగా.. సీపీఐ 22 వార్డులను గెలుచుకుంది. ఇక అధికార కాంగ్రెస్ పార్టీకి 22, బీఆర్ఎస్ పార్టీకి 8, సీపీఎం 1, బీజేపీ 1, స్వతంత్రులు 6 స్థానాల్లో జయకేతనం ఎగురవేశారు. కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని దక్కించుకునేందుకు మేజిక్ ఫిగర్ 31 కాగా.. సీపీఐ పార్టీకి మరో 9 కార్పొరేటర్ల మద్దతు అవసరం కానుంది. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు సీపీఐ పార్టీకి ఏ పార్టీ మద్దతు తెలుపుతుంది అనేది ఆసక్తికరంగా మారింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సీపీఐ పూర్తిగా మద్దతు తెలపడంతో కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గ సీటును ఆ పార్టీకి ఇచ్చింది. ఈ కొత్తగూడెం అసెంబ్లీ సీటు నుంచి పోటీ చేసిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విజయం సాధించి.. ఏకైక సీపీఐ ఎమ్మెల్యేగా తెలంగాణ అసెంబ్లీలో అడుగుపెట్టారు. ఇప్పుడు కొత్తగూడెం కార్పొరేషన్‌లో కూడా సీపీఐ విజయం సాధించడంతో మళ్లీ సీపీఐ-కాంగ్రెస్ నేతృత్వంలో మేయర్ పీఠాన్ని దక్కించుకుంటారా లేదా అనేది చూడాల్సి ఉంది. అయితే సీపీఐ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ సాబీర్ పాషా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఆసక్తికరంగా మారాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తమకు సరైన గౌరవం కల్పించలేదని ఆరోపించారు. అందుకే కాంగ్రెస్ పార్టీతో పొత్తు లేకుండా టీడీపీతో కలిసి పోటీ చేసినట్లు వివరించారు. దీన్ని బట్టి చూస్తుంటే.. సీపీఐ కాంగ్రెస్ పార్టీతో కలుస్తుందా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మద్దతు లేకుండానే సీపీఐ పార్టీ.. కొత్తగూడెంలో అత్యధిక కార్పొరేటర్లను గెలిపించుకోవడంతో.. ఎర్రసైన్యంలో నూతనోత్తేజం నెలకొంది. మరోవైపు.. సీపీఐ పార్టీ తమ పాత మిత్రుడైన బీఆర్ఎస్‌తో కలిసి కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని దక్కించుకుంటుందని ఊహాగానాలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం సీపీఐకి 25 స్థానాలు, బీఆర్ఎస్‌కు 9 స్థానాలు ఉండటంతో ఈ రెండు పార్టీలు కలిస్తే.. సులువుగా మేయర్ కుర్చీని దక్కించుకోవచ్చని భావిస్తున్నారు. అయితే దీనికి సంబంధించి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఇక వామపక్ష పార్టీ అయిన సీపీఎం, ఐదుగురు స్వతంత్రులు సీపీఐకి మద్దతు పలికినా.. మేయర్ సీటును దక్కించుకోవచ్చనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి.

# ఇండిపెండెంట్ అభ్యర్థి సంచలన డిమాండ్..



మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో ప్రధాన పార్టీలకు స్వతంత్ర అభ్యర్థుల రూపంలో కొత్త తలనొప్పులు వచ్చి పడ్డాయి. ఆయా మున్సిపాలిటీల్లో తమ పార్టీ అభ్యర్థులు గెలిచినప్పటికీ.. విజయానికి కావాల్సిన సీట్లు రాకపోవడంతో.. ఇప్పుడు ఆ పార్టీలకు స్వతంత్రుల మద్దతు అవసరమైంది. ఈ నేపథ్యంలోనే ఇండిపెండెంట్లుగా పోటీ చేసి గెలిచిన వారికి బాగా డిమాండ్ పెరిగింది. దీంతో వాళ్లు.. తమకు ఏ పార్టీ అయితే ఛైర్మన్ పదవి ఇస్తుందో ఆ పార్టీకే మద్దతు తెలుపుతామని గొంతెమ్మ కోరికలు కోరుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ.. అత్యధిక స్థానాలను కైవసం చేసుకుని.. మున్సిపాలిటీలను సొంతం చేసుకుంది. అదే సమయంలో కార్పొరేషన్లలో కూడా అధిక వార్డులను హస్తం పార్టీ నేతలే గెలుచుకున్నారు. కానీ కొన్ని మున్సిపాలిటీలు మాత్రం హంగ్ వచ్చాయి. ఆ మున్సిపాలిటీల్లోని వార్డుల్లో ఓటర్లు అటు కాంగ్రెస్ పార్టీకి కాకుండా.. ఇటు బీఆర్ఎస్ పార్టీకి స్పష్టమైన మెజారిటీ ఇవ్వకపోవడంతో.. సందిగ్ధ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలోనే ఆ మున్సిపాలిటీల్లో గెలిచిన ఇండిపెండెంట్ అభ్యర్థుల మద్దతు ఇప్పుడు తప్పనిసరిగా మారింది. తమ మద్దతు అవసరం కావడంతో.. స్వతంత్ర అభ్యర్థులకు భారీగా డిమాండ్ నెలకొంది. మరోవైపు.. ఈ మున్సిపల్ ఎన్నికల్లో క్యాంపుల రాజకీయాలు ఇప్పటికే తారస్థాయికి చేరుకున్నాయి. ఇప్పటికే గెలిచిన వారు చేజారిపోకుండా ఉండేందుకు అన్ని పార్టీలు తమ అభ్యర్థులను క్యాంపులకు తరలించాయి. ఎవరికీ తెలియకుండా రహస్య ప్రాంతాలకు తీసుకెళ్లాయి. ఇక హంగ్ ఏర్పడిన మున్సిపాలిటీల్లో మెజారిటీ మార్కును అందుకునేందుకు ఇతర పార్టీలు, మరీ ముఖ్యంగా స్వతంత్ర అభ్యర్థులకు గాలం వేస్తున్నాయి. తమ పార్టీకి మద్దతు తెలిపిన వారికి భారీగా ఆఫర్లు ప్రకటిస్తున్నాయి. ఏది అడిగినా చేసే విధంగా వారిని బుజ్జగిస్తూ.. తమ వైపు లాక్కునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. అయితే.. ఇదే అదునుగా భావిస్తున్న ఇండిపెండెంట్ అభ్యర్థులు.. గొంతెమ్మ కోరికలకు తెరలేపుతున్నారు. తమకు మున్సిపల్ ఛైర్మన్ పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. తమ మద్దతు కావాలంటే.. తామే మున్సిపల్ ఛైర్మన్ కుర్చీలో కూర్చుంటామని తేల్చి చెబుతున్నారు. దీంతో ఆయా పార్టీలు తలలు పట్టుకుంటున్నాయి. ఇన్ని రోజులు తమ పార్టీ కోసం పనిచేసి.. తమ పార్టీ గుర్తు మీద ఎన్నికల్లో పోటీ చేసి కౌన్సిలర్లుగా గెలిచిన వారిని కాదని.. ఇప్పుడు మద్దతు తెలిపిన వ్యక్తికి మున్సిపల్ ఛైర్మన్ పదవిని ఎలా కట్టబెడతామని అయోమయంలో పడ్డాయి. అంతేకాకుండా ఒకవేళ వారికి మున్సిపల్ ఛైర్మన్ పదవిని అప్పగించినా.. ఆ తర్వాత తమ పార్టీ నుంచి జంప్ అయితే పరిస్థితి ఏంటి అనేది కూడా ఆలోచన చేస్తున్నాయి. అంతమందిని గెలిపించుకున్నా.. మెజార్టీ మార్కును అందుకోకపోవడంతో.. ఆయా మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పరిస్థితి చాలా దారుణంగా మారింది. దాదాపు ఇప్పటివరకు వెల్లడైన ఫలితాలను బట్టి చూస్తుంటే.. రాష్ట్రవ్యాప్తంగా 12 మున్సిపాలిటీల్లో హంగ్ ఏర్పడింది. దీంతో ఆ మున్సిపాలిటీ పరిధిలో జోరుగా అభ్యర్థులను కొనుగోలు చేసే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అలియాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల్లో మొత్తం 11 మంది ఇండిపెండెంట్లు పోటీ చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు ధీటుగా ప్రచారం చేసిన ఏడో వార్డు కౌన్సిలర్ గాదె వెంకటేష్.. తన సీటులో గెలుపొందారు. అలియాబాద్ మున్సిపాలిటీలో మొత్తం 20 వార్డులు ఉండగా.. అందులో కాంగ్రెస్ పార్టీ 8 వార్డులు.. బీఆర్ఎస్ 7 వార్డులు, బీజేపీ 3 వార్డులు.. ఒక వార్డులో బీఎస్పీ విజయం సాధించాయి. ఎవరికీ స్పష్టమైన మెజార్టీ రాకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన గాదె వెంకటేష్ మద్దతు కీలకంగా మారింది. దీంతో ఆయనను ఒప్పించేందుకు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రయత్నాలు చేయగా.. మున్సిపల్ ఛైర్మన్ పదవిని తనకు ఏ పార్టీ ఇస్తే వారికే తాను మద్దతు తెలుపుతానని గాదె వెంకటేష్ తేల్చి చెప్పడంతో పార్టీలకు పెద్ద షాక్ తగిలినట్లయింది. మరోవైపు.. జనగామ మున్సిపాలిటీలోనూ ఇదే రకమైన పరిస్థితి నెలకొంది. జనగామలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు సమాన వార్డుల్లో విజయం సాధించగా.. 15వ వార్డులో గెలిచిన స్వతంత్ర అభ్యర్థి పాండు మద్దతు రెండు పార్టీలకు కీలకంగా మారింది. దీంతో అతడి మద్దతు పొందేందుకు ప్రయత్నించిన కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు.. పాండును తమ వాహనాల్లో ఎక్కించుకుని తీసుకెళ్లేందుకు ఘర్షణకు దిగడంతో అక్కడ ఉద్రిక్తత చెలరేగింది. అయితే తనకు మున్సిపల్ ఛైర్మన్ పదవి ఇస్తానంటేనే ఏ పార్టీకైనా మద్దతు పలుకుతానని చెప్పడంతో వారు షాక్‌కు గురయ్యారు.

# మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నాడని సస్పెండ్..

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా తన భార్య తరఫున ప్రచారంలో పాల్గొన్నట్లు ఓ కానిస్టేబుల్‌పై ఆరోపణలు రాగా.. అతడిని సస్పెండ్ చేయడం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా వెలువడిన ఫలితాల్లో.. ఆ సస్పెండ్ అయిన కానిస్టేబుల్ భార్య విజయం సాధించారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేసిన ఆ కానిస్టేబుల్ భార్య.. తన ప్రత్యర్థిపై గెలుపొందారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనంగా మారిన కానిస్టేబుల్ సస్పెన్షన్ వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. సిద్దిపేట జిల్లా చేర్యాల మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ తరఫున గీతాంజలి పోటీ చేశారు. అయితే గీతాంజలి భర్త రమేష్ కానిస్టేబుల్ కాగా.. ఆయన కూడా ప్రచారంలో పాల్గొన్నట్లు పోలీస్ ఉన్నతాధికారులకు సమాచారం అందింది. చేర్యాల మండలం కొమురవెల్లి పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా రమేష్ పని చేస్తున్నాడు. దీంతో విచారణ చేపట్టిన ఉన్నతాధికారులు.. ఆ కానిస్టేబుల్‌ను విధుల నుంచి సస్పెండ్ చేశారు. ఈ సస్పెన్షన్‌ను నిరసిస్తూ.. ఆ కానిస్టేబుల్, తన భార్య, కుటుంబ సభ్యులతో ఆందోళన చేపట్టడంతో ఈ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా చర్చకు దారి తీసింది. ఇక తాజాగా వెలువడిన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో గీతాంజలి గెలిచారు. చేర్యాల మున్సిపాలిటీ 2వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ తరఫున కమలాపురం గీతాంజలి పోటీ చేయగా.. తాజా ఫలితాల్లో ఆమె విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసిన ముస్త్యాల తేజపై 223 ఓట్ల తేడాతో గెలిచారు. కమలాపురం గీతాంజలికి 620 ఓట్లు పోల్ కాగా.. ముస్త్యాల తేజకు కేవలం 397 ఓట్లు పడ్డాయి. ఇక మూడో స్థానంలో ఉన్న బీజేపీ అభ్యర్థి చంద స్వరూప షారోన్‌కు కేవలం 14 ఓట్లు మాత్రమే వచ్చాయి. దీంతో కమలాపురం గీతాంజలి ఘన విజయాన్ని సొంతం చేసుకున్నారు. అయితే ఇటీవల తన భర్తను సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు రావడంపై బీఆర్ఎస్ అభ్యర్థి కమలాపురం గీతాంజలి తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. తన ఎన్నికల ప్రచారంలో తన భర్త ప్రచారంలో పాల్గొనలేదని.. డీసీపీ తిట్టినందుకు ఆయన కళ్లు తిరిగి పడిపోయాడని తెలిపారు. ఈ నేపథ్యంలోనే తన భర్తను ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందించామని.. తాను పోటీలో నిల్చున్నందుకే తన భర్తను కానిస్టేబుల్ విధుల నుంచి సస్పెండ్ చేశారని ఆమె తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తన భర్తను విధుల నుంచి సస్పెండ్ చేయడం కాంగ్రెస్ నేతలు చేస్తున్న కక్షపూరిత చర్యల్లో భాగమని.. వెంటనే సస్పెన్షన్ ఎత్తివేయాలని ఆమె డిమాండ్ చేస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించారు.



# అదితితో ఇషాన్ డేటింగ్..



ఇషాన్ కిషన్, అదితి హుందియాతో డేటింగ్ చేస్తున్నాడన్న తాత వ్యాఖ్యలతో పెళ్లి వార్తలు వైరల్ అయ్యాయి. అయితే ఇషాన్ తల్లి సుచిత్రాదేవి ఈ రూమర్లను ఖండిస్తూ, ఇప్పుడు క్రికెట్‌పైనే దృష్టి పెట్టాల్సిన సమయమని స్పష్టం చేశారు. ఇషాన్ వయస్సు కూడా చాలా చిన్నదే అన్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు. పాకిస్తాన్‌పై 77 పరుగులతో మెరిసిన ఇషాన్, కిషన్ వ్యక్తిగత విషయాలను పక్కన పెట్టి టీమ్ విజయాలకే ప్రాధాన్యం ఇస్తున్నాడు. టీమిండియా యువ వికెట్‌కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ ప్రస్తుతం మైదానంలోనే కాదు, బయట కూడా వార్తల్లో నిలుస్తున్నాడు. పాకిస్తాన్‌పై టీ20 వరల్డ్‌కప్ మ్యాచ్‌లో అద్భుతమైన ఇన్నింగ్స్‌తో భారత్‌కు ఘన విజయం అందించిన ఇషాన్, ఇప్పుడు తన వ్యక్తిగత జీవితంతో సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాడు. ఇషాన్ తాత అనురాగ్ పాండే ఇటీవల మీడియాతో మాట్లాడుతూ, మోడల్ అదితి హుందియాతో ఇషాన్ రిలేషన్‌లో ఉన్నాడని వెల్లడించారు. అంతేకాదు "వాళ్లు పెళ్లి చేసుకోవాలంటే మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. ఇషాన్ ఎవరిని పెళ్లి చేసుకున్నా మేము అంగీకరిస్తాం" అంటూ చెప్పాడు. ఈ మాటలతో ఇషాన్ పెళ్లి త్వరలోనే జరగబోతోందన్న వార్తలు వైరల్‌గా మారాయి. ఈ రూమర్లపై ఇషాన్ తల్లి సుచిత్రాదేవి స్పందిస్తూ స్పష్టత ఇచ్చారు. "ఇది పెళ్లి గురించి మాట్లాడే సమయం కాదు. ఇప్పుడు అతడు పూర్తిగా క్రికెట్‌పైనే దృష్టి పెట్టాలి. ఇంకా చిన్న వయస్సే. సోషల్ మీడియాలో వచ్చిన పోస్టులు చూసి తాత అలా మాట్లాడారు. వృద్ధులు కొంచెం ఎమోషనల్‌గా ఉంటారు" అని ఆమె తెలిపారు. అదేవిధంగా, సోషల్ మీడియాలో వస్తున్న వార్తలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వొద్దని అభిమానులకు ఆమె సూచించారు. ఇషాన్ తాత అనురాగ్ పాండే గతంలో మాట్లాడుతూ "ఆదితి అతడి గర్ల్‌ఫ్రెండ్. ఆమె మోడల్. పిల్లలు సంతోషంగా ఉంటే మేము కూడా సంతోషమే. ఇషాన్ ఎవరిని పెళ్లి చేసుకున్నా మాకు అభ్యంతరం లేదు" అని తెలిపారు. ఈ వ్యాఖ్యలే పెళ్లి వార్తలకు కారణమయ్యాయి. పెళ్లి రూమర్ల మధ్యలోనూ, ఇషాన్ ఆటపై ఎలాంటి ప్రభావం పడలేదు. పాకిస్తాన్‌తో జరిగిన కీలక మ్యాచ్‌లో 40 బంతుల్లో 77 పరుగులు చేసి మ్యాచ్ విన్నర్‌గా నిలిచాడు. కఠినమైన పిచ్‌పై కూడా ధైర్యంగా బ్యాటింగ్ చేసి భారత్‌ను 175 పరుగుల స్కోర్‌కు చేర్చాడు. అంతేకాదు, వికెట్ల వెనుక కూడా చురుకుగా వ్యవహరించి ఉస్మాన్ ఖాన్‌ను స్టంప్ చేయడం ద్వారా కీలక బ్రేక్ ఇచ్చాడు. మ్యాచ్ అనంతరం ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్న ఇషాన్ మాట్లాడుతూ "ఈ విజయం ఒక్క నాదికాదు. ఇది మొత్తం టీమ్‌ది, అభిమానులది. నేను సింపుల్‌గా ఆడాను. ఇంకా ముందున్న మ్యాచ్‌లపై దృష్టి పెట్టాలి" అని చెప్పాడు. ఇషాన్ ప్రస్తుతం టీమిండియాతో టీ20 వరల్డ్‌కప్‌లో మంచి ఫామ్‌లో కొనసాగుతున్నాడు. సూపర్-8 దశకు భారత్ అర్హత సాధించడంతో, అతడిపై మరింత బాధ్యత పెరిగింది. ఈ సమయంలో వ్యక్తిగత జీవితంపై కాకుండా, జట్టు విజయాలపైనే అతడు దృష్టి పెట్టినట్టు స్పష్టంగా తెలుస్తోంది.



# భారత్ బలహీనతను పసిగట్టి, దెబ్బకొడుతున్న ప్రత్యర్థి జట్లు..!



పవన్ కల్యాణ్ హీరోగా సురేందర్ రెడ్డి దర్శకత్వంలో రూపొందనున్న భారీ చిత్రంపై మరో ఆసక్తికర వార్త వినిపిస్తోంది. వక్కంతం వంశీ కథ అందిస్తున్న ఈ సినిమాను రామ్ తాళ్లూరి నిర్మించనున్నారు. జూన్‌లో షూటింగ్ ప్రారంభం కానుండగా, 2027 సంక్రాంతికి విడుదల చేసేలా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. మొదట ఈ ప్రాజెక్ట్‌లో ఇమాన్వీ హీరోయిన్‌గా ఎంపికైనట్లు ప్రచారం జరిగింది. అయితే తాజా సమాచారం ప్రకారం 'నారీ నారీ నడుమ మురారి'తో గుర్తింపు పొందిన సాక్షి వైద్యను కథానాయికగా ఫైనల్ చేసినట్లు సినీ వర్గాల్లో చర్చ సాగుతోంది. తెలుగు సినీ ఇండస్ట్రీలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌కి ఉండే క్రేజ్ నెక్స్ట్ లెవల్ అనే చెప్పాలి. యూత్ నుంచి ఫ్యామిలీస్ వరకు, మాస్ నుంచి క్లాస్ ఆడియన్స్ వరకు ఆయన సినిమాలు చూడాలని ఎదురుచూస్తుంటారు. ఓ వైపు రాజకీయాల్లో బిజీగా ఉంటూనే వరుసగా సినిమాలు చేస్తోన్న ఆయన గతేడాది 'ఓజీ'తో తన కెరీర్లోనే బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ అందుకున్నారు. ఎన్నో అంచనాలతో వచ్చిన ఆ చిత్రం పవన్‌ని రూ.300 కోట్ల క్లబ్‌లో నిలబెట్టింది. ఇదే ఉత్సాహంలో పవన్ మరో సినిమాతో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు. పవన్ కళ్యాణ్ హీరోగా, శ్రీలీల, రాశీఖన్నా హీరోయిన్లుగా హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన 'ఉస్తాద్ భగత్‌సింగ్' మూవీ మార్చి 26న విడుదల కానుంది. మరోవైపు పవన్ కళ్యాణ్, దర్శకుడు సురేందర్ రెడ్డి కాంబినేషన్‌లో భారీ సినిమా రూపుదిద్దుకోనున్న విషయం తెలిసిందే. రామ్ తాళ్లూరి నిర్మాణంలో తెరకెక్కనున్న ఈ చిత్రం ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. ఈ చిత్రానికి సంబంధించి హీరోయిన్ విషయంలో రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. పవన్‌కి జోడీగా 'ఫౌజీ' బ్యూటీ ఇమాన్వీ ఇస్మాయిల్‌ని తీసుకోవాలని మేకర్స్ అనుకుంటున్నట్లుగా ఇటీవల వార్తలొచ్చాయి. పవన్ కళ్యాణ్ పక్కన ఫ్రెష్ ఫేస్ అయితే బాగుంటుందని అనుకున్న సురేందర్ రెడ్డి .. ఇమాన్వీ తీసుకోవాలని ఫిక్స్ అయినట్లు వార్తలొచ్చినా మేకర్స్ నుంచి ఎలాంటి అప్‌డేట్ రాలేదు. ఇమాన్వీ అయితే తమ హీరో పక్కన బాగుంటుదని మెగా ఫ్యాన్స్ కూడా సంబరపడిపోయారు. అయితే అది జరిగేలా కనిపించడం లేదు. ప్రస్తుతం రేసులోకి మరో హీరోయిన్ ఎంటర్ అయినట్లు తెలుస్తోంది. ఆమె మరెవరో కాదు సాక్షి వైద్య . ఈ సంక్రాంతికి 'నారీ నారీ నడుమ మురారి'తో హిట్టు అందుకున్న ఈ బ్యూటీని హీరోయిన్‌గా తీసుకోవాలని మేకర్స్ ఫిక్స్ అయినట్లు టాక్ బలంగా వినిపిస్తోంది. సాక్షి వైద్య 'ఏజెంట్' మూవీతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. అఖిల్ అక్కినేని హీరోగా నటించిన ఆ చిత్రానికి సురేందర్ రెడ్డే డైరెక్టర్ కావడం విశేషం. ఆ తర్వాత ఆమె మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ సరసన 'గాండీవధారి అర్జున' మూవీలో నటించింది. ఈ రెండు చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఘోరంగా నిరాశ పరిచినా సాక్షి మాత్రం మంచి మార్కులే కొట్టేసింది. అయితే వరుస పరాజయాల నేపథ్యంలోనే ఆమెకు సరైన అవకాశాలు రాలేదు. చివరికి శర్వానంద్ సరసన 'నారీ నారీ నడుమ మురారి'లో ఛాన్స్ దక్కించుకోవడంతో పాటు మంచి హిట్టుని కూడా ఖాతాలో వేసుకుంది. దీంతో ప్రస్తుతం టాలీవుడ్ మేకర్స్ నుంచి వరుస ఆఫర్లు వస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే పవన్ కళ్యాణ్‌కి జోడీగా సాక్షి వైద్యని తీసుకోవాలనుకుంటున్నారన్న వార్త ఇండస్ట్రీలో బలంగా వినిపిస్తోంది. ఇదే నిజమైతే ఆమె పంట పండినట్లేనని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, స్టైలిష్ డైరెక్టర్ సురేందర్ రెడ్డి కలయికలో రానున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రం టాలీవుడ్‌లో సరికొత్త సంచలనాలకు వేదిక కాబోతోంది, ఎందుకంటే వీరిద్దరి కాంబినేషన్ కోసం అభిమానులు దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్నారు. రాజకీయాల్లో ఉప ముఖ్యమంత్రిగా బిజీగా ఉంటూనే తన సినిమా కట్టుబాట్లను పూర్తి చేసేందుకు పవన్ సిద్ధమవ్వడం, అందులోనూ వక్కంతం వంశీ వంటి పవర్‌ఫుల్ రైటర్ అందించిన స్క్రిప్ట్ కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. నిర్మాత రామ్ తాళ్లూరి ఎక్కడా రాజీ పడకుండా భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మించేందుకు సన్నాహాలు చేస్తుండగా, సాంకేతిక నిపుణుల ఎంపికలో కూడా సురేందర్ రెడ్డి తనదైన శైలిలో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా హీరోయిన్ విషయంలో జరుగుతున్న సోషల్ మీడియా ప్రచారం సినిమాకు విపరీతమైన హైప్‌ను తీసుకొచ్చింది, మొదట ప్రభాస్ సినిమా వార్తలతో వెలుగులోకి వచ్చిన ఇమాన్వీ పేరు వినిపించినా, ఇప్పుడు సాక్షి వైద్య వైపు మొగ్గు చూపడం వెనుక దర్శకుడికి ఆమెపై ఉన్న నమ్మకమే ప్రధాన కారణమని తెలుస్తోంది. 'ఏజెంట్' సినిమా సమయంలోనే ఆమె నటన, స్క్రీన్ ప్రెజెన్స్ పట్ల సురేందర్ రెడ్డి ఆకర్షితులయ్యారు, ఆ సినిమా ఫలితం ఎలా ఉన్నా సాక్షికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన అప్పుడే ఊహించారు. ఇప్పుడు శర్వానంద్ సరసన 'నారీ నారీ నడుమ మురారి'తో బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకోవడంతో ఆమెకు గోల్డెన్ లెగ్ అనే ముద్ర పడింది, ఇది పవన్ సినిమాకు అదనపు బలం చేకూరుస్తుందని మేకర్స్ భావిస్తున్నారు. పవన్ కళ్యాణ్ తన కెరీర్ పీక్ స్టేజ్‌లో ఉన్న తరుణంలో, 'ఓజీ' ఇచ్చిన మాసివ్ హిట్ తర్వాత వస్తున్న ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులను తిరగరాయడం ఖాయమని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. 2027 సంక్రాంతి బరిలో ఈ చిత్రాన్ని నిలపడం ద్వారా పండుగ సీజన్ అడ్వాంటేజ్‌ను పూర్తిగా వాడుకోవాలని చిత్ర బృందం భావిస్తోంది, ఇందుకోసం జూన్ నుంచి నిరంతరాయంగా షెడ్యూల్స్ ప్లాన్ చేస్తున్నారు. కేవలం కమర్షియల్ హంగులే కాకుండా, సామాజిక అంశాలను మేళవిస్తూ సురేందర్ రెడ్డి మార్క్ స్టైలిష్ యాక్షన్ సీక్వెన్స్‌లు ఈ సినిమాలో హైలైట్‌గా నిలవనున్నాయి. పవన్ కళ్యాణ్ బాడీ లాంగ్వేజ్‌కు తగ్గట్టుగా వక్కంతం వంశీ డైలాగ్స్ రాస్తున్నారని, ముఖ్యంగా పొలిటికల్ టచ్ ఉన్న మాస్ ఎలిమెంట్స్ థియేటర్లలో ఈలలు వేయించేలా ఉంటాయని సమాచారం. సాక్షి వైద్యకు ఇది కెరీర్ టర్నింగ్ పాయింట్ అని చెప్పవచ్చు, ఎందుకంటే మెగా హీరోల సరసన నటించే అవకాశం రావడం ఒక ఎత్తయితే, ఏకంగా పవర్ స్టార్ పక్కన మెయిన్ లీడ్‌గా నటించడం ఆమెను స్టార్ హీరోయిన్ల లీగ్‌లోకి తీసుకెళ్తుంది.

# పాక్‌ను సూపర్-8 చేర్చిన ఓపెనర్.. టాప్ స్కోరర్‌గా 'స్వార్థపరుడు'..!




టీ20 వరల్డ్ కప్ 2026లో పాకిస్థాన్ తదుపరి దశకు అర్హత సాధించింది. నమీబియాతో జరిగిన మ్యాచ్‌లో ఘన విజయం సాధించిన పాక్ సూపర్ 8లో అడుగుపెట్టింది. ఈ మ్యాచ్‌లో పాక్ ఓపెనర్ ఫర్హాన్ అజేయ శతకం బాదాడు. భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో ఫస్ట్ ఓవర్‌లోనే డకౌట్ అయినప్పటికీ.. మిగతా మూడు మ్యాచ్‌ల్లో కలిపి 220 పరుగులు చేసిన ఫర్హాన్.. ఈ టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో అగ్రస్థానానికి ఎగబాకాడు. పాకిస్థాన్ జట్టు టీ20 వరల్డ్ కప్‌లో సూపర్-8 దశకు చేరింది. నెదర్లాండ్స్‌పై కష్టం మీద గెలిచి.. భారత్ చేతిలో ఓటమితో ఒత్తిడికి లోనైన పాకిస్థాన్.. తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో మాత్రం అదరగొట్టింది. కొలంబో వేదికగా బుధవారం నమీబియాతో జరిగిన మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాక్ 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 199 పరుగులు చేసింది. ప్రత్యర్థిని 97 పరుగులకే ఆలౌట్ చేసిన పాక్.. 102 పరుగుల భారీ తేడాతో గెలిచి సూపర్-8లో అడుగుపెట్టింది. భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో తొలి ఓవర్లోనే డకౌట్‌గా వెనుదిరిగిన పాకిస్థాన్ ఓపెనర్ సాహిబ్‌జాదా ఫర్హాన్ .. నమీబియాపై అజేయ శతకం బాదాడు. 11 ఫోర్లు 4 సిక్సర్ల సాయంతో 58 బంతుల్లో 100 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. మరో ఓపెనర్ సైమ్ అయూబ్ (14 పరుగులు), ఖవాజా నఫయ్ (5) తక్కువ స్కోరుకే ఔటయ్యారు. కానీ కెప్టెన్ సల్మాన్ ఆఘా (23 బంతుల్లో 38), షాదాబ్ ఖాన్ (22 బంతుల్లో 36)తో కలిసి ఫర్హాన్ పాకిస్థాన్‌కు భారీ స్కోరు అందించాడు. ఓ దశలో 27 బంతుల్లో 30 రన్స్ మాత్రమే చేసిన ఫర్హాన్ ఆ తర్వాత చాలా వేగంగా పరుగులు రాబట్టాడు. 19వ ఓవర్ ముగిసే సరికి 99 పరుగులతో ఉన్న ఫర్హాన్.. 20వ ఓవర్ తొలి బంతికి షాదాబ్ సింగిల్ తీసి ఇవ్వడంతో.. తర్వాతి బంతికి శతకం పూర్తి చేసుకున్నాడు. తద్వారా టీ20 వరల్డ్ కప్‌లో అహ్మద్ షెహజాద్ తర్వాత సెంచరీ చేసిన రెండో పాకిస్థానీ బ్యాటర్‌గా రికార్డుల్లోకి ఎక్కాడు. అయితే ఈ ఓవర్లో షాదాబ్ రెండు సిక్సర్లు కొట్టగా.. ఫర్హాన్ రెండు బంతుల్లో ఒక్క పరుగు మాత్రమే చేశాడు. ఆఖరి ఓవర్లో సెంచరీ కోసం సింగిల్ తీసిన ఫర్హాన్ స్వార్థపరుడంటూ భారత మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ మండిపడ్డాడు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన నమీబియా.. ఉస్మాన్ తారిఖ్ (4 వికెట్లు), షాదాబ్ ఖాన్ (3 వికెట్లు) దెబ్బకు 97 పరుగులకే కుప్పకూలింది. నమీబియా బ్యాటర్లలో ఓపెనర్ లారెన్ స్టీన్‌కాంప్ (23), అలెగ్జాండర్ వోల్‌షెంక్ (20) మాత్రమే డబుల్ డిజిట్ మార్క్ అందుకోగా, మిగతా బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యారు. పాకిస్థాన్ బ్యాటర్ ఫర్హాన్.. గత ఏడాది జరిగిన ఆసియా కప్‌లో బుమ్రా బౌలింగ్‌లో మూడు సిక్సులు కొట్టాడు. భారత్‌పై హాఫ్ సెంచరీ చేశాక గన్ షూట్ సెలబ్రేషన్స్‌తో వివాదానికి తెర తీశాడు. ఈ టీ20 వరల్డ్ కప్‌లోనూ బుమ్రా బౌలింగ్‌లో అతడు సిక్సులు కొడతాడని ఫ్యాన్స్ భావించారు. కానీ హార్దిక్ వేసిన ఫస్ట్ ఓవర్లోనే ఫర్హాన్ ఔటయ్యాడు. భారత్‌తో మ్యాచ్‌లో విఫలమైనప్పటికీ, మిగతా మ్యాచ్‌ల్లో ఫర్హాన్ సత్తా చాటాడు. నెదర్లాండ్స్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో 47 రన్స్ చేసిన ఫర్హాన్.. అమెరికాతో జరిగిన మ్యాచ్‌లో 73 రన్స్ చేశాడు. చిన్న జట్లపై చెలరేగిన ఆడిన ఫర్హాన్.. ఈ టీ20 వరల్డ్ కప్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో అగ్రస్థానానికి చేరుకున్నాడు. ఫర్హాన్ 4 మ్యాచ్‌ల్లో 73.33 యావరేజ్‌తో 220 పరుగులు చేశాడు. సౌతాఫ్రికా కెప్టెన్ అయిడెన్ మార్‌క్రమ్ 178 రన్స్‌తో రెండో స్థానంలో ఉండగా.. ఇషాన్ కిషన్ 176 రన్స్‌తో మూడో స్థానంలో కొనసాగుతున్నాడు.




# పవన్‌కి జోడీగా శర్వానంద్ హీరోయిన్?..

పవన్ కల్యాణ్ హీరోగా సురేందర్ రెడ్డి దర్శకత్వంలో రూపొందనున్న భారీ చిత్రంపై మరో ఆసక్తికర వార్త వినిపిస్తోంది. వక్కంతం వంశీ కథ అందిస్తున్న ఈ సినిమాను రామ్ తాళ్లూరి నిర్మించనున్నారు. జూన్‌లో షూటింగ్ ప్రారంభం కానుండగా, 2027 సంక్రాంతికి విడుదల చేసేలా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. మొదట ఈ ప్రాజెక్ట్‌లో ఇమాన్వీ హీరోయిన్‌గా ఎంపికైనట్లు ప్రచారం జరిగింది. అయితే తాజా సమాచారం ప్రకారం 'నారీ నారీ నడుమ మురారి'తో గుర్తింపు పొందిన సాక్షి వైద్యను కథానాయికగా ఫైనల్ చేసినట్లు సినీ వర్గాల్లో చర్చ సాగుతోంది. తెలుగు సినీ ఇండస్ట్రీలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌కి ఉండే క్రేజ్ నెక్స్ట్ లెవల్ అనే చెప్పాలి. యూత్ నుంచి ఫ్యామిలీస్ వరకు, మాస్ నుంచి క్లాస్ ఆడియన్స్ వరకు ఆయన సినిమాలు చూడాలని ఎదురుచూస్తుంటారు. ఓ వైపు రాజకీయాల్లో బిజీగా ఉంటూనే వరుసగా సినిమాలు చేస్తోన్న ఆయన గతేడాది 'ఓజీ'తో తన కెరీర్లోనే బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ అందుకున్నారు. ఎన్నో అంచనాలతో వచ్చిన ఆ చిత్రం పవన్‌ని రూ.300 కోట్ల క్లబ్‌లో నిలబెట్టింది. ఇదే ఉత్సాహంలో పవన్ మరో సినిమాతో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు. పవన్ కళ్యాణ్ హీరోగా, శ్రీలీల, రాశీఖన్నా హీరోయిన్లుగా హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన 'ఉస్తాద్ భగత్‌సింగ్' మూవీ మార్చి 26న విడుదల కానుంది. మరోవైపు పవన్ కళ్యాణ్, దర్శకుడు సురేందర్ రెడ్డి కాంబినేషన్‌లో భారీ సినిమా రూపుదిద్దుకోనున్న విషయం తెలిసిందే. రామ్ తాళ్లూరి నిర్మాణంలో తెరకెక్కనున్న ఈ చిత్రం ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. ఈ చిత్రానికి సంబంధించి హీరోయిన్ విషయంలో రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. పవన్‌కి జోడీగా 'ఫౌజీ' బ్యూటీ ఇమాన్వీ ఇస్మాయిల్‌ని తీసుకోవాలని మేకర్స్ అనుకుంటున్నట్లుగా ఇటీవల వార్తలొచ్చాయి. పవన్ కళ్యాణ్ పక్కన ఫ్రెష్ ఫేస్ అయితే బాగుంటుందని అనుకున్న సురేందర్ రెడ్డి .. ఇమాన్వీ తీసుకోవాలని ఫిక్స్ అయినట్లు వార్తలొచ్చినా మేకర్స్ నుంచి ఎలాంటి అప్‌డేట్ రాలేదు. ఇమాన్వీ అయితే తమ హీరో పక్కన బాగుంటుదని మెగా ఫ్యాన్స్ కూడా సంబరపడిపోయారు. అయితే అది జరిగేలా కనిపించడం లేదు. ప్రస్తుతం రేసులోకి మరో హీరోయిన్ ఎంటర్ అయినట్లు తెలుస్తోంది. ఆమె మరెవరో కాదు సాక్షి వైద్య . ఈ సంక్రాంతికి 'నారీ నారీ నడుమ మురారి'తో హిట్టు అందుకున్న ఈ బ్యూటీని హీరోయిన్‌గా తీసుకోవాలని మేకర్స్ ఫిక్స్ అయినట్లు టాక్ బలంగా వినిపిస్తోంది. సాక్షి వైద్య 'ఏజెంట్' మూవీతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. అఖిల్ అక్కినేని హీరోగా నటించిన ఆ చిత్రానికి సురేందర్ రెడ్డే డైరెక్టర్ కావడం విశేషం. ఆ తర్వాత ఆమె మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ సరసన 'గాండీవధారి అర్జున' మూవీలో నటించింది. ఈ రెండు చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఘోరంగా నిరాశ పరిచినా సాక్షి మాత్రం మంచి మార్కులే కొట్టేసింది. అయితే వరుస పరాజయాల నేపథ్యంలోనే ఆమెకు సరైన అవకాశాలు రాలేదు. చివరికి శర్వానంద్ సరసన 'నారీ నారీ నడుమ మురారి'లో ఛాన్స్ దక్కించుకోవడంతో పాటు మంచి హిట్టుని కూడా ఖాతాలో వేసుకుంది. దీంతో ప్రస్తుతం టాలీవుడ్ మేకర్స్ నుంచి వరుస ఆఫర్లు వస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే పవన్ కళ్యాణ్‌కి జోడీగా సాక్షి వైద్యని తీసుకోవాలనుకుంటున్నారన్న వార్త ఇండస్ట్రీలో బలంగా వినిపిస్తోంది. ఇదే నిజమైతే ఆమె పంట పండినట్లేనని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, స్టైలిష్ డైరెక్టర్ సురేందర్ రెడ్డి కలయికలో రానున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రం టాలీవుడ్‌లో సరికొత్త సంచలనాలకు వేదిక కాబోతోంది, ఎందుకంటే వీరిద్దరి కాంబినేషన్ కోసం అభిమానులు దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్నారు. రాజకీయాల్లో ఉప ముఖ్యమంత్రిగా బిజీగా ఉంటూనే తన సినిమా కట్టుబాట్లను పూర్తి చేసేందుకు పవన్ సిద్ధమవ్వడం, అందులోనూ వక్కంతం వంశీ వంటి పవర్‌ఫుల్ రైటర్ అందించిన స్క్రిప్ట్ కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. నిర్మాత రామ్ తాళ్లూరి ఎక్కడా రాజీ పడకుండా భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మించేందుకు సన్నాహాలు చేస్తుండగా, సాంకేతిక నిపుణుల ఎంపికలో కూడా సురేందర్ రెడ్డి తనదైన శైలిలో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా హీరోయిన్ విషయంలో జరుగుతున్న సోషల్ మీడియా ప్రచారం సినిమాకు విపరీతమైన హైప్‌ను తీసుకొచ్చింది, మొదట ప్రభాస్ సినిమా వార్తలతో వెలుగులోకి వచ్చిన ఇమాన్వీ పేరు వినిపించినా, ఇప్పుడు సాక్షి వైద్య వైపు మొగ్గు చూపడం వెనుక దర్శకుడికి ఆమెపై ఉన్న నమ్మకమే ప్రధాన కారణమని తెలుస్తోంది. 'ఏజెంట్' సినిమా సమయంలోనే ఆమె నటన, స్క్రీన్ ప్రెజెన్స్ పట్ల సురేందర్ రెడ్డి ఆకర్షితులయ్యారు, ఆ సినిమా ఫలితం ఎలా ఉన్నా సాక్షికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన అప్పుడే ఊహించారు. ఇప్పుడు శర్వానంద్ సరసన 'నారీ నారీ నడుమ మురారి'తో బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకోవడంతో ఆమెకు గోల్డెన్ లెగ్ అనే ముద్ర పడింది, ఇది పవన్ సినిమాకు అదనపు బలం చేకూరుస్తుందని మేకర్స్ భావిస్తున్నారు. పవన్ కళ్యాణ్ తన కెరీర్ పీక్ స్టేజ్‌లో ఉన్న తరుణంలో, 'ఓజీ' ఇచ్చిన మాసివ్ హిట్ తర్వాత వస్తున్న ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులను తిరగరాయడం ఖాయమని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. 2027 సంక్రాంతి బరిలో ఈ చిత్రాన్ని నిలపడం ద్వారా పండుగ సీజన్ అడ్వాంటేజ్‌ను పూర్తిగా వాడుకోవాలని చిత్ర బృందం భావిస్తోంది, ఇందుకోసం జూన్ నుంచి నిరంతరాయంగా షెడ్యూల్స్ ప్లాన్ చేస్తున్నారు. కేవలం కమర్షియల్ హంగులే కాకుండా, సామాజిక అంశాలను మేళవిస్తూ సురేందర్ రెడ్డి మార్క్ స్టైలిష్ యాక్షన్ సీక్వెన్స్‌లు ఈ సినిమాలో హైలైట్‌గా నిలవనున్నాయి. పవన్ కళ్యాణ్ బాడీ లాంగ్వేజ్‌కు తగ్గట్టుగా వక్కంతం వంశీ డైలాగ్స్ రాస్తున్నారని, ముఖ్యంగా పొలిటికల్ టచ్ ఉన్న మాస్ ఎలిమెంట్స్ థియేటర్లలో ఈలలు వేయించేలా ఉంటాయని సమాచారం. సాక్షి వైద్యకు ఇది కెరీర్ టర్నింగ్ పాయింట్ అని చెప్పవచ్చు, ఎందుకంటే మెగా హీరోల సరసన నటించే అవకాశం రావడం ఒక ఎత్తయితే, ఏకంగా పవర్ స్టార్ పక్కన మెయిన్ లీడ్‌గా నటించడం ఆమెను



## కల్ట్ సినిమాపై ఫోకస్ పెట్టిన విశ్వక్ సేన్..

వరుస పరాజయాల్లో ఉన్న యంగ్ హీరో విశ్వక్ సేన్, ఇటీవల 'ఫంకీ' సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. అనుదీప్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయింది. దీంతో మరోసారి తన స్వీయ దర్శకత్వంలో హిట్టు కొట్టాలని ఫిక్స్ అయ్యాడు మాస్ కా దాస్. తాజాగా 'కల్ట్' మూవీ టీజర్ రిలీజ్ డేట్ అనౌన్స్ చేశారు. ఇది ఇండియన్ సినిమాలోనే తీవ్రమైన హింసతో కూడిన మొట్టమొదటి స్లాషర్ అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఓ వైలెంట్ పోస్టర్ షేర్ చేశారు. టాలీవుడ్ యంగ్ హీరో విశ్వక్ సేన్ కెరీర్ ప్రారంభం నుంచీ వైవిధ్యమైన చిత్రాల్లో నటిస్తూ, తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. యూత్ లో మంచి ఫాలోయింగ్ క్రియేట్ చేసుకున్నారు. ఓవైపు హీరోగా నటిస్తూనే, మరోవైపు డైరెక్షన్ కూడా చేస్తున్నారు. ఆయన స్వీయ దర్శకత్వంలో ప్రస్తుతం 'కల్ట్' అనే సినిమా తెరకెక్కుతోంది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన అప్డేట్ అందించారు విశ్వక్ సేన్ ఇంతకముందు తాను హీరోగా నటిస్తూ 'ఫలక్‌నుమా దాస్', 'దాస్ కా దమ్కీ' వంటి సినిమాలకు దర్శకత్వం వహించారు. ఈ క్రమంలో గతేడాది 'కల్ట్' మూవీని అనౌన్స్ చేశారు. గ్రాండ్ గా టైటిల్ పోస్టర్ లాంచ్ చేశారు. దీన్ని తెలుగు, హిందీతో పాటుగా ఇంగ్లీష్, జపనీస్, స్పానిష్ వంటి అంతర్జాతీయ భాషల్లోనూ రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత ఈ చిత్రానికి సంబంధించి ఎలాంటి అప్డేట్ బయటకు రాలేదు. ఉన్నట్టుండి ఈ మూవీ టీజర్ రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. 'కల్ట్' మూవీ టీజర్‌ను 2026 ఫిబ్రవరి 21న విడుదల చేయబోతున్నట్లు విశ్వక్ సేన్ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. "వార్నింగ్: మోస్ట్ వైలెన్స్ జరగబోతోంది. అదే రోజు మధ్యాహ్యం 3 గంటల నుంచి టీజర్ లాంచ్ ఈవెంట్ నిర్వహిస్తున్నాం" అని తెలిపారు. 'కల్ట్' అనేది ఇండియన్ సినిమాలో తీవ్రమైన హింసతో కూడిన ఫస్ట్ స్లాషర్ అని, ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు చేపట్టానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఓ ఇంట్రెస్టింగ్ పోస్టర్ ను షేర్ చేసుకున్నారు. 'కల్ట్' టీజర్ అనౌన్స్ మెంట్ పోస్టర్ లో విశ్వక్ సేన్ సూటు బూటు వేసుకొని, స్టైల్ గా సిగరెట్ తాగుతూ.. చేతిలో ఒక పెద్ద గొడ్డలి పట్టుకొని కనిపిస్తున్నాడు. ఏరులై పారుతున్న రక్తాన్ని చూస్తుంటే, ఇందులో హింస ఏ రేంజ్ లో ఉంటుందో అర్థమవుతోంది. అందుకేనేమో "ఇది బొమ్మ కాదు. జోక్ కాదు. పిల్లల కోసం అసలే కాదు" అని విశ్వక్ సేన్ హెచ్చరిస్తున్నాడు. అది ఎలాంటి కల్ట్ కంటెంట్ అనేది టీజర్ వచ్చిన తర్వాత అందరికీ క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. విశ్వక్ సేన్ గత కొన్నాళ్లుగా వరుస ఫ్లాప్స్ లో ఉన్నారు. లాస్ట్ ఇయర్ వాలెంటైడ్స్ డేకి వచ్చిన 'లైలా' సినిమా డిజాస్టర్ గా మారగా.. ఈ ఏడాది ప్రేమికుల దినోత్సవం సందర్భంగా వచ్చిన 'ఫంకీ' మూవీ కూడా ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోయింది. అనుదీప్ కేవీ డైరెక్ట్ చేసిన ఈ సినిమాకి మొదటి ఆట నుంచే మిశ్రమ స్పందన వచ్చింది. దానికి తగ్గట్టుగానే కలెక్షన్స్ వస్తున్నాయి. అయితే విశ్వక్ సేన్ ఈ సినిమా ఫలితం గురించి పెద్దగా ఆలోచించకుండా, వెంటనే తన నెక్ట్ మూవీపై ఫోకస్ పెట్టినట్లు అర్థమవుతోంది. అందుకే 'ఫంకీ' రిలీజైన ఐదు రోజుల్లోనే 'కల్ట్' సినిమా ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు. మరి ఈ చిత్రమైనా మాస్ కా దాస్ కి హిట్టిస్తుందేమో చూడాలి.




## ఎన్టీఆర్-నీల్ ప్రాజెక్ట్‌కి రామ్‌చరణ్ మూవీ టైటిల్?

జూనియర్ ఎన్టీఆర్ ఉ ప్రశాంత్ నీల్ కాంబోలో తెరకెక్కుతున్న భారీ యాక్షన్ చిత్రం 'డ్రాగన్' (వర్కింగ్ టైటిల్)కు టైటిల్ మార్పు జరిగే అవకాశాలు ఉన్నట్లు తాజా టాక్. మేకర్స్ 'బ్రూస్‌లీ' పేరును పరిశీలిస్తున్నారన్న వార్త అభిమానుల్లో ఆసక్తి రేపుతోంది. ఇదిలా ఉంటే, షూటింగ్ సమయంలో ఎన్టీఆర్ అస్వస్థతకు గురయ్యారన్న ప్రచారం మధ్య ఆయన తాజా ఎయిర్‌పోర్ట్ లుక్ వైరల్ అయింది. ప్రస్తుతం జోర్డాన్‌లో కీలక యాక్షన్ షెడ్యూల్ కొనసాగుతోంది. అధికారిక టైటిల్ ప్రకటన కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. జూనియర్ ఎన్టీఆర్ హీరోగా, ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా యాక్షన్ ఎంటర్టైనర్ 'డ్రాగన్' (వర్కింగ్ టైటిల్)పై భారీ అంచనాలు నెలకొన్నాయి. మైత్రి మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో రుక్మిణీ వసంత్ కథానాయికగా నటిస్తుండగా, అనిల్ కపూర్, టోవినో థామస్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. భారీ యాక్షన్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే ప్రశాంత్ నీల్ మార్క్‌లో హై వోల్టేజ్ సన్నివేశాలతో సినిమా తెరకెక్కుతున్నట్లు సమాచారం. రవి బస్రూర్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని 2026 జూన్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసే ఆలోచనలో మేకర్స్ ఉన్నారు. ఇదిలా ఉంటే ఇటీవల ఈ సినిమా షూటింగ్ సందర్భంగా ఎన్టీఆర్ అస్వస్థతకు గురయ్యారనే వార్తలు అభిమానుల్లో ఆందోళన రేకెత్తించాయి. వరుస నైట్ షూట్స్, కఠినమైన యాక్షన్ సన్నివేశాలు, వాతావరణ మార్పుల కారణంగా ఆయనకు జ్వరం, బలహీనత వచ్చినట్లు టాక్ వినిపించింది. ఈ ప్రచారం నడుమ హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఎన్టీఆర్ కనిపించిన తాజా వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. స్లిమ్ ఫిట్ బాడీ, లాంగ్ బియర్డ్, చెవికి రింగ్, హుడ్డీతో స్టైలిష్‌గా కనిపించిన ఆయన లుక్ అభిమానులను ఫిదా చేసింది. "ఇదే డ్రాగన్ ఫైనల్ లుక్" అంటూ ఫ్యాన్స్ కామెంట్స్‌తో సోషల్ మీడియాలో హల్‌చల్ చేశారు. పూర్తి ఎనర్జీతో కనిపించిన ఎన్టీఆర్‌ను చూసి అభిమానుల్లో ఊరట చెందారు. ప్రస్తుతం ఈ చిత్రం నెక్స్ట్ షెడ్యూల్‌ను విదేశాల్లో ప్లాన్ చేశారు. ముఖ్యంగా జోర్డాన్‌లో భారీ యాక్షన్ ఎపిసోడ్స్ చిత్రీకరించనున్నట్లు సమాచారం. ఈ షెడ్యూల్‌లో ఎన్టీఆర్‌తో పాటు ప్రధాన తారాగణం పాల్గొననుంది. ప్రశాంత్ నీల్ స్టైల్‌లో రా యాక్షన్‌కు పెద్ద పీట వేస్తున్న ఈ సినిమా విజువల్‌గా గ్రాండ్‌గా ఉండబోతుందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఇదే సమయంలో ఈ మూవీ టైటిల్ మార్పుపై కూడా ఆసక్తికరమైన చర్చ సాగుతోంది.



Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jaganana colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com